శ్రీ వాసవాంబాయైనమః




విశాఖ

# సంస్కృతి

తెలుగు మాసపత్రిక

మార్చి 2014

వెల రూ. 20/-



## ఉగాది

- సాఫల్యం
- గురుతులు
- భారతీయ మహిళ
- ఆశాకిరణం క్రేజీవాల్



మహా అన్నదాత

మన చలమయ్య

RNI No. APTEL/2012/42810 POSTAL REGISTERED No. VSP-189/2013-2015

# విశాఖ సంస్కృతి

తెలుగు మాసపత్రిక

సంపుటి : 2 సంచిక : 8 పేజీలు : 56 వెల : రూ. 20/-

డోర్ నెం. 53-20-16/2, చైతన్యనగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం - 13
ఫోన్ నెం. 9603076777, Email : visakhasamskruthi2012@gmail.com

ముఖచిత్రం : బాలి

## విషయ సూచిక

ఉగాది 5
జయోస్తు 7
శ్రీ రామాయనం 8
కీర్తన ఐపిఎస్ 11
డిజైనర్ బేబి 13
ఆరోగ్యం 14
నదీ ప్రస్థానం 16
మూమెంట్స్ 20
విశాఖ సంతకం 21
గొంతువిప్పరా 23
మన చలమయ్య 27
సాఫల్యం 38
తాపత్రయం 41
గురుతులు 43
సైకాలజి 45
డబుల్ ప్రమోషన్ 48
తెల్లచొక్కా 49
భారతీయ మహిళ 50
వినోద వల్లరి 52
ఆశాకిరణం క్రేజీవాల్ 54

# బుద్ధి చెబుదాం

సహజంగా ప్రజాస్వామ్య దేశంలో నివసించే ప్రతీ పౌరుడికి తన భావాన్ని ఎక్కడైనా, ఎప్పుడైనా వెలుబుచ్చే అవకాశం ఉంటుంది. కాని ఆంధ్రప్రదేశ్‌లో నివసించే ప్రజలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం ఆటువంటి ఆవకాశం ఇవ్వలేదు. ప్రజల మనోభావాలు గ్రహించకుండా తమ ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంది. అప్రజాస్వామికంగా రాష్ట్రపతి పాలన విధించింది. ప్రజాస్వామ్యవాదులపై తుపాకీ గురి పెట్టారు. మీరేం మాట్లాడకండి... ఖబడ్ధార్ అంటూ హెచ్చరించారు. మా చేతిలో రాజ్యాధికారం ఉంది, మేం తలచుకుంటే ఏమైనా చేస్తాం, అడగడానికి మీరెవ్వరూ, మేం చెప్పినట్లు నడుచుకొండి, లేదంటే ఇబ్బందులకు గురవ్వుతారు అంటూ హుకుం జారీ చేసింది. తమ చేతిలో అధికారంతో ఉందన్న గర్వంతో ఏమి చేసినా చెల్లుబాటు అవుతుంది అన్న రీతిలో వ్యవహరించింది. క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా అధినాయకత్వం ఆడిన మాటలకు గంగిరెద్దులా తలూపారు. తమ రాజకీయ భవిష్యత్తు చూసకున్నారే తప్ప ప్రజల గురించి ఏమాత్రం ఆలోచించలేదు. గల్లీలో ఓ మాట, ఢిల్లీలో ఓమాట మాట్లాడుతూ తమ పబ్బం గడుపుకున్నారు. తమకు ప్రజలే ముఖ్యం పార్టీ కాదంలూ ప్రగల్భాలు పలికారు. వీరి మాటల్ని అమాయక తెలుగు ప్రజలు నమ్మేశారు. ఒకవైపు ప్రజలు ఉద్యమాలు చేస్తున్నా నాయకులు మాత్రం తమ పదవీ కాలాన్ని ఏమాత్రం వృధా కాకుండా చూసుకున్నారు. తమకు రావాల్సిన అన్ని ప్యాకేజీలు, సౌలభ్యాలు అనుభవించారు. అందరూ కలసి తెలుగు ప్రజల గొంతు నొక్కేసారు. ప్రజాస్వామ్యం దేశంలో ప్రజాస్వామ్యం కోసం పోరాడవలసిన అగత్యం తెలుగు ప్రజలకు ఏర్పడింది. ఇదీ దౌర్భాగ్యం.

ఎన్నికల నగరా మోగింది. ఇప్పుడు రాజకీయ పార్టీల నేతలకు ప్రజలతో అవసరం పడింది. ఇంటింటికి వస్తారు. మాకు ఓటేయండి, మీకు అది చేస్తాం, ఇది చేస్తాం అంటూ శుష్క వాగ్ధానాలు చేస్తారు. కల్లిబొల్లి కబుర్లు చెబుతారు. ఈ పొరపాటు మేం చేయలేదు. మా పార్టీ పెద్దలు చేశారు. మేం చెప్పాల్సినదంతా చెప్పాం అయినా మా మాట పార్టీ అధిష్టానం వినలేదు అంటూ కల్లిబొల్లి కబుర్లు చెబుతారు. మనం వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదు. వీళ్ళు మళ్ళీ ఐదేళ్ల వరకు మన కంటికి కనబడరు. ఈ విషయాన్ని మనం తెలుసుకోవాలి. ఇప్పుడు ఓటు అనే ఆయుధం మన చేతిలో ఉంది. మన పెద్దలు చెబుతుంటారు. ప్రతీ వ్యక్తికి ఓ రోజు వస్తుందని. ఇప్పుడు మనకి ఓ మంచి అవకాశం వచ్చింది. మనల్ని అగౌరపరచిన నేతలకు బుద్ధి చెబుదాం. ప్రజలు తలచుకుంటే ఏమైనా చేస్తారు అన్న నిజం కుహనా రాజకీయ నేతలకు  తెలియాలి. అవకాశ వాదంతో రాజకీయ నాయకులు చొక్కాలు మార్చినట్లు పార్టీలు మారుస్తున్నారు. ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి, ఈ పార్టీ నుంచి మరో పార్టీకి కుప్పిగెంతులు వేస్తున్నారు. మనం గతాన్ని మర్చిపోతామని వారి అపోహ. మనం ఏం చెప్పినా నమ్ముతామని అనుకుంటున్నారు. ఆ పార్టీలో ఉన్నప్పుడు అధినాయకత్వం విప్ జారీ చేయడంతో అలా చేయాల్సి వచ్చింది. ఇష్టం లేకపోయినా వారు చెప్పిన మాట వినాల్సి వచ్చింది. ఈ పార్టీలో అటువంటి దేమీ ఉండదు. మేం ఏం చెబితే అదే వేదం అంటూ కబుర్లు చెప్పి నమ్మించడానికి ప్రయత్నం చేస్తారు. ఈ తరహా మాటలు నమ్మకండి. ఇప్పుడు పొరపాటు చేస్తే మళ్లీ ఐదేళ్లు బాధపడాల్సి వస్తుంది. ప్రజల మనోభావాలను అర్థం చేసుకోని నేతలకు ఓటుతో బుద్ధి చెబుదాం. నీతిగా, నిజాయితీ వ్యవహరిస్తూ, సామాన్య ప్రజల మనోభావాలను గుర్తెరిగి ప్రవర్తించే నేతలను మన నాయకులుగా ఎన్నుకుందాం. అవినీతి రహిత సమాజం నిర్మాణంలో భాగస్వామ్యుల మవుదాం......



శిరేల సన్యాసిరావు,
ఎడిటర్





నందిరాజు రాధాకృష్ణ
హైదరాబాద్
98481 28215

# ఉగాది



**వే**దాలను ఆధారం చేసుకొని వ్రాయబడిన "సూర్య సిద్ధాంతం" అనే ఖగోళ జ్యోతిష గ్రంథంలో పేర్కొన్న విధంగా:

"చైత్రమాసి జగద్బ్రహ్మ సపర్ణ పథమే అహని
వత్సరాదౌ వసంతాదౌ రసరాద్యే తద్వైవచ,"

బ్రహ్మకల్పం ఆరంభమయే మొదటి యుగాది అంటే మొదటి సంవత్సరం (ప్రభవ)లో మొదటి ఋతువు వసంత ఋతువులో మొదటి మాసం (చైత్రమాసం)లో మొదటి తిథి అయిన పాడ్యమి నాడు, మొదటి రోజైన ఆదివారం నాడు యావత్తు సృష్టిని ప్రభవింపజేసాడని అర్థం. అందుకే మొదటి సంవత్సరానికి "ప్రభవ " అని పేరు. చివరి అరవయ్యవ సంవత్సరం పేరు "క్షయ" అనగా నాశనం అని అర్థం. కల్పాంతంలో సృష్టి నాశనమయ్యేది కూడ "క్షయ" సంవత్సరంలోనే. అందుచేతనే చైత్రమాసంలో శుక్లపక్షంలో సూర్యోదయ సమయానికి పాడ్యమి తిథి ఉన్న రోజును యుగాది అదే ఉగాదిగా నిర్ణయించబడింది. "ఉగాది" అన్న తెలుగు మాట "యుగాది" అన్న సంస్కృతపద వికృతి రూపం. బ్రహ్మ దేముడు ఒక కల్పం ప్రళయంతో అంతమై తిరిగి కొత్త బ్రహ్మకల్పంలో సృష్టిని ఆరంభించిన రోజు.

పండుగలు మన హైందన సంస్కృతికి చిహ్నాలు. ఇందులో ముఖ్యమైన ఉగాది. ప్రకృతితో ముడిపడిన ఈ పండుగ ప్రతి జీవికి చైతన్యంతో కూడిన ఆనందాన్నిస్తుంది. కొత్త వెలుగు, కొత్త తేజం, కొత్త

భారం.. నవ నవోన్మేష ఆలోచనల కోసం ప్రతివారు ఆరాటపడుతుంటారు. నిన్నటితో పాత భావన ముగిసింది. కొత్త మార్పుల్ని నూతన మోదాల్నీ తెస్తుంది ఉగాది. ప్రతి మానవుడు మార్పు కోసం ఎదురు చూస్తుంటారు. ఆ మార్పు కలిగిన సమయమే ఉగాది అవుతుంది. కొత్తదనానికి శ్రీకారం అన్నమాట. కొత్త వత్సరానికి ప్రారంభం అన్న మాట. విజయాలను మూటగట్టి ఇచ్చే వత్సరంలోకి ఇప్పుడు అడుగు పెట్టాం. ఇన్నాళ్లూ... శిశిరంలో స్తబ్దుగా ఉన్న పుడమి ఇప్పుడు భానుడి చురుకైన కిరణాలతో చైతన్య దీప్తితో వెలిగిపోయే వేళ. నిన్న మొన్నటి వరకు వీడని చల్లదనం... తొలగని పొగమంచు మబ్బులు ఇప్పుడు కన్పించవు. స్తబ్దత కనుమరుగై చురుకుదనం వస్తుంది. ఆకులు రాలి కళ తప్పిన చెట్టూ పుట్టా ఇప్పుడు లేలేత చిగుళ్ళతో కొత్త కళను తెస్తారు. వసంతమాసం ప్రారంభమైందనడానికి సంకేతంగా కోకిలలు మధుర గానాన్ని ఆలపిస్తుంటాయి.

తెలతెలవారుతుంటే మావిచివుళ్లను తిన్న మత్త కోకిలలు గమ్మత్తుగా కుహూ..కుహూ.. అంటే మైమరవని హృదయం ఉండదు. విరగబూసిన వేపపూత వెదజల్లే సువాసన ఆస్వాదిస్తూంటే కొత్త శక్తి పుట్టుకొస్తుంది. తెలుగు నూతన వత్సరాది... ఉగాది. ఈ శుభవేళ ఉగాది ప్రాశస్త్యాన్ని తెలుసుకుందాం. ఉగ+ఆది=ఉగాది అనీ, ఉగస్య ఆది ఉగాది అని వ్యుత్పత్త్యార్థాలు చెబుతుంటారు పండితలోకం. ఉగము అనగా జన్మ, ఆయుష్షు అని అర్థాలు కలవు. అంటే ప్రపంచం యొక్క జన్మ ఆయుష్షులకు మొదటి రోజు కనుక 'ఉగాది' అయింది. ఉగాది అను తెలుగు పదానికి సంస్కృత రూపమే 'యుగాది'. యుగ+ఆది=యుగాది. ప్రారంభమైన సమయము. నూతన వధూవరులు వివాహమైన క్షణం నుండి నూతన జీవితం



ప్రారంభిస్తారు. దీనికి చిహ్నం బండి కాడిని పెండ్లి కూతురుపై నుంచి దానికున్న రంధ్రాల



ద్వారా వరుసతో మంత్రజలాన్ని అభిషేకిస్తారు. యుగము అనగా బండికాడి అని, జంట అని అర్థాలు కూడా ఉన్నాయి. యుగాది అన్న సంస్కృత పదానికి వికృతి రూపం ఉగాది. సృష్టి ఆరంభమైన మొదటి రోజు అని చెప్పుకోవచ్చు.

ఉగాదినాడే బ్రహ్మ సృష్టిని ప్రారంభించాడని అంటారు. మహావిష్ణువు మత్స్యావతారము ధరించి సోమకుడిని సంహరించి వేదాలను రక్షించి బ్రహ్మకు అప్పగించిన రోజు కూడా ఇదేనని ప్రతీతి. శ్రీరాముడు, విక్రమాదిత్యుడు, శాలివాహనుడు పట్టాభిషిక్తుడైన రోజుకూడా ఉగాదే. వరాహమిహిరుడు పంచాంగాన్ని జాతికి అంకితం చేసినది ఉగాదినాడే. పురాణాల ప్రకారం బ్రహ్మ చైత్ర కృష్ణ పాడ్యమి రోజున సృష్టిని ప్రారంభించినట్లు కథనం. కలియుగ ఆరంభంలో వరాహమిహిరుడు ఇదే రోజున పంచాంగాన్ని ఆవిష్కరించినట్లు కథనం. చారిత్రక కథనం ప్రకారం ఛత్రపతి శివాజీ ఇదే రోజున పట్టాభిషిక్తులయ్యారు. దేశంలోని వివిధ ప్రాంతాల ఉగాది కంటే తెలుగు ఉగాదికి ప్రత్యేక ప్రాముఖ్యత కలదు. ఆ రోజున తెలుగు సంవత్సరాదితో పాటు, వసంతఋతువు కూడ ప్రవేశిస్తుంది. మాసంలోని పౌర్ణమి రోజున వచ్చే నక్షత్రం పేరు ఆ మాసానికి పేరుగా నిర్ధారించారు. ఆ ప్రకారం తెలుగు సంవత్సరం చైత్రంలో మొదలై ఫాల్గుణంతో ముగుస్తుంది. ఒక సంవత్సరాన్ని ఆయనంగా, ఆయనాన్ని ఋతువులుగా, ఋతువును మాసాలుగా, మాసాన్ని పక్షంగా, పక్షాన్ని రోజులుగా విభజించారు. తెలుగు సంవత్సరాలు ప్రభవ నామంతో మొదలై అక్షయతో ముగుస్తాయి. షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి. జీవితంలో అన్ని రకాల పరిస్థితులకు ఇది సంకేతం. బెల్లం (తీపి), చింతపండు(పులుపు), మిరియపు పొడి(కారం), వేపపువ్వు(చేదు), మామిడి ముక్కలు (వగరు), లవణం (ఉప్పు) తగుపాళ్లలో కలిపి పచ్చడి చేసుకుంటారు. కాలంలో మార్పుల కారణంగా మనుషులు అనేక అనారోగ్యాలకు గురవుతుంటారు. ఈ పచ్చడి తినడం వల్ల శ్లేష్మ, వాత, పిత్త రోగాలు రాకుండా ఉంటాయని విశ్వాసం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2625**

* * *